
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

బుధవారం 13 నవంబరు 2024


## అంగరంగ వైభవంగా శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతం పూజ

- రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు - భారీగా పాల్గొన్న హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు





మిగతా 8లో

## బాసర ఐఐఐటీ లో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థినికి, కుటుంబానికి న్యాయం చేయాలి



మిగతా 8లో

## సమగ్ర కుటుంబ సర్వేపై సందేహాలు వద్దు

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మిగతా 5లో

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం :ఆర్డీవో రవీందర్ రెడ్డి



మిగతా 5లో

## విధి నిర్వహణ ఎంత ముఖ్యమో,ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యం

: అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి

సిద్దిపేట:మేజర్ న్యూస్: ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ సహాయ సహకారాలతో సిద్దిపేట ప్రభుత్వ డాక్టర్లచే సిద్దిపేట జిల్లా పోలీస్ సిబ్బందికి అధికారులకు గత 15 రోజుల నుండి వార్షిక ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ పరీక్షల్లో భాగంగా 54 రకాల టెస్ట్ రిపోర్ట్ ల ప్రకారం మొదటి విడతగా యాభై మంది అధికారులకు సిబ్బందికి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో టెస్టులకు సంబంధించిన రిపోర్ట్స్ ద్వారా డాక్టర్లచే కౌన్సిలింగ్ నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశామన్నారు.ఈ ప్రక్రియ 15 రోజుల వరకు కొనసాగుతుందని ఆరోగ్య పరిరక్షణ గురించి సిబ్బంది పాటుపడాలని మంచి ఆహారం తీసుకోవాలని పోలీస్ అధికారులకు సిబ్బందికి సూచించారు.వత్తిడి లేకుండా చూసుకోవాలని స్వాత్విక ఆహారం భుజించడం ఉత్తమమని సూచించారు.తీసుకునే ఆహారంలో పాలు పండ్లు తప్పకుండా ఉండాలని ఆరోగ్య పరిరక్షణకు ప్రతిరోజు యోగా స్విమ్మింగ్ వాకింగ్ రన్నింగ్ లలో ఏదో ఒకటి చేస్తూ ఉండాలన్నారు.అధికారులు, సిబ్బందిది జిల్లా మొత్తంలోని ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తామన్నారు.తీవ్రమైన వ్యాధుల బారిన పడే వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ప్రతి మూడు నెలలకు ఒకసారి టెస్టులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ విమల



థామస్,సూపరిండెంట్ డాక్టర్ శాంతి, ఆర్ఎంఓ జ్యోతి,వైద్యులు కాంత శ్రీ,గీత,చేతన్ రాహుల్, శ్యామ్,ప్రియ,నాగార్జున,హరికృష్ణ మెడికల్ సిబ్బంది,ఆర్ఎస్ఐ వెంకటరమణ,పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల చోరీ కేసును చేదించిన పోలీసులు

జిన్నారం మేజర్ న్యూస్:వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని పోలీసులు కటకటాల వెనక్కి పంపారు. కేసుకు సంబంధించిన వివరాలను జిన్నారం సీఐ సుధీర్ కుమార్ మీడియా సమావేశంలో సోమవారం వెల్లడించారు. చార్మినార్ కు చెందిన హమీద్ సయ్యద్ (42) కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో అడ్డదారిలో డబ్బు సంపాదించాలని వం-స దొంగతనాలకు స్కెచ్ వేశాడు. ఈనెల మూడవ తేదీన మధ్యాహ్నం 12:30 గంటలకు గుమ్మడిదల గ్రామానికి చెందిన చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఇంట్లో కుటుంబ సభ్యులు తాళం వేసి బంధువుల ఇంటికి పూజకు వెళ్లారు. గమనించిన హమీద్ సయ్యద్ చోరీకి పల్పడ్డాడు. ఇంట్లో చోరీ జరిగిందని తెలుసుకున్న బాధితులు గుమ్మడిదల పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో గుమ్మడిదల ఎస్సై మహేశ్వర్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ మున్నా నాయక్ కిషోర్ పీసీ టీం లు గా ఏర్పడి వారం రోజులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సిసిటీవీ కెమెరాల ద్వారా నిందితుడు హమీద్ సయ్యద్ చోరీకి పాల్పడ్డాడని నిర్ధారించి కేసు చేదించారు. కాగా హమీద్ సయ్యద్ వ్యవహారం పై లోతుగా విచారించిన పోలీసులు మరిన్ని నిజాలు వెలుగు చూశారు. తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలలో సుమారు 150 నుంచి 200 వరకు హమీద్ సయ్యద్ దొంగతనాలకు పాల్పడ్డట్లుగా




రికార్డులను బయటపెట్టారు. హైదరాబాద్ కమిషనరేట్లో 56 సైబరాబాద్ కమిషనరేట్లో 22 రాచకొండ కమిషనరేట్లో 9 అదిలాబాద్ జిల్లాలో 10 కరీంనగర్ జిల్లాలో 8 సంగారెడ్డి జిల్లాలో 7 నిజాంబాద్ జిల్లాలో 5 వరంగల్ జిల్లాలో 2 సిద్దిపేట జిల్లాలో 1 మెదక్ జిల్లాలో 1 చొప్పున కేసులు నమోదు చేశారు. కేసును చేదించిన పోలీసు అధికారులను సిబ్బందిని సుధీర్ కుమార్ అభినందించారు. కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కొల్చారం మండల గ్రామాల్లో కొనసాగుతున్న సమగ్ర సర్వే

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం గ్రామాలలో సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతుంది. రాష్ట్రంలో కులాల లెక్క తేల్చుకోవటం కోసం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే పైన ప్రజలలో అనేక అనుమానాలు ఉన్నాయి. ఈ సర్వేలో సేకరిస్తున్న వివరాలతో తమకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి .చాలా చోట్ల ప్రజలలో ఆందోళన వ్యక్తం అవుతుంది సర్వేర్ ఇంటికి వచ్చాక తమకు సంబంధించిన వివరాలు ఇంట్లో ఎంతమంది ఉన్నారు ఏం చదువుతున్నారు ఎంత పొలం ఉంది ఇల్లు ఉందా లేదా ఉంటే పెంకుటిల్లా . ఆర్ సి సి బిల్డింగ మొబైల్ ఫోన్లు ఎన్ని ఉన్నాయి. బ్యాంకులో ఎంత అప్పు ఉంది .మోటార్ సైకిల్ కార్ ఉందా లేదా అని అడిగి. తెలుసుకుంటున్నారు.అన్ని వివరాలు చెప్పాలా వద్దా అనే అనుమానంలో అటు ఇటుగా ఉన్నారు కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చాక ఇది రెండో సర్వే గా భావించవచ్చు 6 గ్యాలరీలతో అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి హయాంలో తమకు మంచి జరుగుతుందా లేదా అనే అనుమానంలో ఉన్నారు తమకు సంబంధించిన ఆస్తులు అప్పులు



సంబంధించిన అన్ని వివరాలు చెబుతున్నారు నిరుపేద కుటుంబాలకు ఇల్లు లేని వారికి కొత్తగా ఇల్లు గవర్నమెంట్ ఇస్తుందా లేదా అనే అనుమానం లో ప్రజలు ఏమి తోచని పరిస్థితుల్లో ఉన్నారు ఇప్పటికైతే స్పీడ్. గా సాగుతున్న సర్వే కు ప్రజలు తమ వంతు బాధ్యతగా వివరాలు చెప్పి సహకరిస్తున్నారు

# జిల్లా అధికారులపై దాడికి దిగడం హేయమైన చర్య

## టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్

మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్: జిల్లా అధికారులపై రైతుల పేరుతో కొందరు దాడికి దిగడం హేయమైన చర్యని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. మంగళవారం మెదక్లో ఆయన ఉద్యోగులతో కలిసి మాట్లాడారు వికారాబాద్ జిల్లాలోని లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీ స్థాపన కోసం రైతుల మరియు గ్రామస్తుల అభిప్రాయా సేకరణ కోసం అధికారులు ఏర్పాటు చేసిన గ్రామసభకు రైతులు గైరాజరైనందున లగచర్లలోని ప్రతిపాదిత ఫార్మా కంపెనీ ప్రదేశంలో రైతులు గ్రామస్తులతో కలిసి గూమిగుడి ఉన్న ప్రదేశానికి వెళ్లిన జిల్లా కలెక్టర్ పై రైతుల పేరుతో కొందరు దాడికి యత్నించడం, జిల్లా అధికారులపై దాడికి దిగడం తగదని ఏవైనా భిన్నాభిప్రాయాలు ఉన్నచో గ్రామ సభకు హాజరై విన్నవించాలని, అధికారులు ప్రభుత్వానికి నివేదిస్తారని, ప్రభుత్వ ఆదేశాలు తూచా తప్పకుండా జిల్లా యంత్రాంగం పాటిస్తుందని అన్నారు. జరిగిన సంఘటనకు నిరసనగా



మంగళవారం జిల్లాలోని ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో వీధులకు హాజరై నిరసన తెలియజేశారు, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నిరసన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, సహ అధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాషా, మెదక్ నర్సాపూర్ యూనిట్ ల అధ్యక్షులు ఆరేళ్ల రామా గౌడ్, కే శేషాచారి ఉద్యోగులు విక్రమ్ స్వామి, శ్రీను, సలీం, వెంకటేశంలు పాల్గొన్నారు.

# గజ్వేల్ పోలీస్ స్టేషన్ను సందర్శించిన గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి

## పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు, సీజ్ చేసిన వాహనాల పరిశీలన



గజ్వేల్ మేజర్ న్యూస్ :- వార్షిక తనిఖీల్లో భాగంగా గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి గజ్వేల్ పోలీస్ స్టేషన్ ను ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి సర్వేస్ కు సంబంధించిన సమస్యలపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ పని చేసే చుట్టూ పరిసర ప్రాంతాలు ఇప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి దరఖాస్తు దారునితో సంబంధిత సీఐలు మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. సీజ్ చేసిన వాహనాలను సంబంధిత వాహన యజమానులకు సాధ్యమైనంత త్వరగా అందజేయాలని సూచించారు. విపిఓ వ్యవస్థను మెరుగుపరచాలని, వారంలో రెండు మూడు సార్లు గ్రామాలను సందర్శించాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన కొనసాగాలని తెలిపారు. గజ్వేల్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చూసుకోవాలని తెలిపారు. కేడీలు బీసీలు సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు, అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ప్రతిరోజు నిర్వహించాలన్నారు. ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, సైబర్ నేరాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు, ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు.

# రోడ్డు పనులు పరిశీలించిన జగ్గారెడ్డి







సంగారెడ్డి మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణ అభివృద్ధిలో భాగంగా బైపాస్ రహదారి వెడల్పు కోసం ప్రభుత్వం రూ. 12కోట్లు జీవో తెచ్చిన సందర్భంగా హెచ్ ఎండిఏ అధికారులు మున్సిపల్, ఆర్&బి, ఇరిగేషన్ అధికారులతో కలిసి ఐబీ నుండి బసవేశ్వర విగ్రహం వరకు బైపాస్ రోడ్డును పరిశీలించి వెడల్పు పనుల కోసం అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈకార్యక్రమం కాంగ్రెస్ నాయకులు తోపాజి అనంతకిషన్, కూన సంతోష్, హఫీజ్ షేక్ షఫీ, జార్జ్, కిరణ్ గౌడ్, కౌన్సిలర్లు నాగరాజు, వెంకటరాజు, సోహైల్ అలీ, ప్రదీప్ స్థానిక కాంగ్రెస్ నాయకులు సతీష్ రెడ్డి, రాంచంద్రారెడ్డి, జగన్, చంద్రిక కరుణాకర్, ప్రవీణ్, శ్రీశైలం, బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్లో పశు వైద్య శిబిరం



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : మండలంలోని కొండాపూర్ గ్రామంలో బైరాన్ పల్లి పశు వైద్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బైరాన్ పల్లి పశు వైద్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ పశువులకు సంక్రమించే వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అనంతరం గ్రామంలోని పశువులకు గాలికుంటు వ్యాధులు సోకకుండా 69 పశువులకు టీకాలు వేసి వైద్య చికిత్సలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వి ఏ బోయిని రాజశేఖర్, గోపాల మిత్రులు ఆంజనేయులు రాములు, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయంలో నిరసన



చిన్నకోడూరు, మేజర్ న్యూస్ : ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన వికారాబాద్ కలెక్టర్ పై దాడి చేయడం బాధాకరమని తహశీల్దార్ జయలక్ష్మి అన్నారు.కలెక్టర్ పై దాడిని ఖండిస్తూ మంగళవారం మండల కేంద్రమైన చిన్నకోడూరు తహశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జయలక్ష్మి మాట్లాడుతూ... అధికారులు ప్రజాభిప్రాయం కోసం గ్రామాల్లోకి వెళ్ళితే ప్రజాభిప్రాయం చెప్పాలి తప్ప దాడి చేయడం కరెక్ట్ కాదన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

# యాక్సిడెంట్ పట్టా తగు జాగ్రత్తలు చేపడుతున్న ఎస్సై




కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం లో నీ రాంపూర్ పరిసర ప్రాంతాల్లో రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్నటువంటి చెట్లను మరియు పొదలను జెసిబి సహాయంతో చదును చేయిస్తున్న కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్. చాలా రోజులుగా ప్రమాదకరంగా ఉన్నటువంటి చెట్టుకు వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయని హైదరాబాద్ నుండి మెదక్ చర్చికి మరియు ఇతర ప్రాంతాల నుంచి ఏడుపాయల దుర్గ భవాని దేవస్థానానికి చాలా వాహనాలు వస్తూపోతూ ఉంటాయి వాహనాల పట్ల తగు జాగ్రత్తలు దృష్టిలో పెట్టుకొని రాంపూర్ లో ఉన్నటువంటి ప్రమాదకర చెట్లను పొదలను తీసివేసి ప్రమాదకర ప్రదేశాలను తెలియజేసే బోర్డులను ను ఏర్పాటు చేస్తున్న ఎస్సై మహమ్మద్ గౌస్ పోలీస్ స్టేషన్ సిబ్బంది.

# ఎంబి,బీ,ఎస్ మెడికల్  ఫ్రి, సీటు సాదించిన్న జయ్ జైశ్వంత్

**- రాయికొండ్ మండల మాజీ  మార్కెట్ కమిటీ చైర్మన్ యేసయ్య కృషి వల్లే సాధ్యం**

**- పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపిన మెడికల్ కాలేజీ యాజమాన్యం& సిబ్బంది**




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రాయికోడ్ మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసయ్య  మానవాడు జయ్ జైస్వంత్ సిద్ది పెట్ మిట్టపల్లి,సురభి మెడికల్ సైన్స్ మెడికల్ కాలేజీలో ఎంబి,బీ ఎస్ మెడికల్ ఫ్రీ సీటు సంధించడం జరిగింది. రాయికోడ్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య  కుమార్తె కుమారుడు  జయ్ జస్వంత్, జోష్ణ,జైపాల్ దంపతులకు జన్మించిన కుమారుడు ,ఎన్నో లక్షలు పెట్టీ చదువుతే రాని సీటు తన తెలివి తేటలతో చదివి ఫ్రీ సీటు సాధించడం అంటే ఆషామాషీ కాదు అలాంటి సీటు ఫ్రీగా సంధించాడు అంటే దాని వెనక తల్లిదండ్రుల కృషి ఎంతో ఉంటుంది. అందులో తాత అయిన ఏసయ్య కృషి ఎంతో కనిపిస్తుంది.అనంతరం జాయ్ జైశ్వంత్ మాట్లాడుతూ,నా ఇంతటి ఎదుగుదలకు నా వెనకాల ఉండి ఎంతో కృషి చేసిన మా తాతయ్య ఏసయ్య,నా తల్లి దండ్రుల వెన్నటు ఉండి ఇల చేస్తే ఇల ఉంటుంది.అని ఎప్పుడు నా వెనకాల ఉండి అన్ని విధాలుగా సహాయం సహకారం చేసినటువంటి నా తల్లి తండ్రికి ఎల్లపుడూ తలవంచి రుణపడి ఉండి నా తల్లి దండ్రులకు సమాజములో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించి సమాజములో తల ఎత్తి బ్రతికేల ఎన్నో మంచి పనులు చేసి నేను నేర్చుకున్న విద్యను పేదలకు అందిస్త అన్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఇన్స్పెక్టర్లు, సైదా, ముత్యంరాజు, ఎస్ఐలు  యాదవ రెడ్డి, శంకర్, మరియు గజ్వేల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గోమాతకు సీమంతం



 గజ్వేల్ మేజర్ న్యూస్ :–గజ్వేల్ పట్టణ కేంద్రంలోని రామాలయంలో కార్తీక మాసాన్ని   పురస్కరించుకొని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ అధ్యక్షతన వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గోమాతకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లిముఖ్య అతిథులుగా  గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి గుప్తాలి , వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్, వాసవి క్లబ్ యూత్ ప్రెసిడెంట్ సిద్దిపేట, అర్వపల్లి హరికిరణ్, పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ  కార్తీక మాసం శుద్ధ ఏకాదశి రోజున శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి మాత పారాయణ కార్యక్రమము, గోమాతకు శ్రీమంతం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగిందని, ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ సభ్యులను అభినందనలు తెలిపారు. ఆ కన్యకా పరమేశ్వరి అమ్మవారి,గోమాత ఆశీస్సులు ప్రతి కుటుంబానికి ఉండాలని వారు కోరారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోమాత శ్రీమంతం మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, నాయకులు తడక లింగం, సిద్ది బిక్షపతి, ఏర్రం శ్రీనివాస్ అయిత సత్యనారాయణ,గంగిశెట్టి వెంకటేశం, సిద్ది నవీన్, ఉమేష్ , ప్రశాంత్, వెంకటేశం, సత్యనారాయణ, శంకర్, కాశినాథ్, లత, నాగమణి, శారదా, లక్ష్మి, వాసవి, ఆర్యవైశ్య నాయకులు  మహిళా మణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజకీయాల్లోకి రావడానికి ఉద్యోగంలో ఎదురైన అనుభవాలే ప్రధాన కారణం

**పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి మాజీ డిఎస్పి.గంగాధర్.**



సిద్దిపేట:మేజర్ న్యూస్:  సంచార జాతిలో జన్మించి ఉన్నత ఉద్యోగం సాధించి ఉద్యోగాన్ని సైతం వదులుకొని యువతకు, ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతోనే పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని ఎమ్మెల్సీ అభ్యర్థి మధనం గంగాధర్ తెలిపారు.మంగళవారం స్థానిక  సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఉమ్మడి కరీంనగర్,నిజామాబాద్, ఆదిలాబాద్,మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి గంగాధర్ మాట్లాడారు.తాను చిన్నతనం నుండి భిక్షువుగా,బాల కార్మికుడిగా, పేపర్ బాయ్ గా పనిచేసి ఎస్సైగా ఉద్యోగం సాధించి డిఎస్పి వరకు ప్రమోషన్లు పొందానని తెలిపారు. అలాగే తన సర్వీసులో అనేక అవార్డులు రివార్డులు సొంతం చేసుకున్నానని,ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో యువ నాయకత్వం అవసరం ఎంతో ఉందని వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నానన్నారు.  ఇరవై ఆరు ఏండ్లుగా పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో పని చేశాని తనది సొంత జిల్లా నిజామాబాద్ అని చెప్పారు. తాను రాజకీయాల్లోకి రావడానికి ఉద్యోగ జీవితంలో ఎదురైన అనుభవాలే ప్రధాన కారణమన్నారు.ఇప్పటి వరకు ఒక పరిమితిలో  తనకు తోచిన విధంగా సామాజిక సేవ చేస్తున్నానని ప్రజా క్షేత్రంలోకి వస్తే ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం ఉంటుందనే ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు.యువత రాజకీయాల్లోకి రావాలని సూచించారు.తన లాంటి వ్యక్తులు రాజకీయాల్లోకి వస్తె ఆదరిస్తారని ఆశిస్తున్నానన్నారు.  ఈ నెల 23నుండి డిసెంబర్ 9వరకు ఓటు హక్కు నమోదుకి మరొకసారి అవకాశం కల్పించిందన్నారు.  సమాజంలో వ్యవస్థలో మార్పు రావాలని కోరుకుంటూ పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని, విద్యావంతులందరూ తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకొని తనను ఆదరించి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# ఉన్నతాధికారులతో ముఖ్య సమావేశంలో మున్సిపల్ కమిషనర్

సిద్దిపేట:మేజర్ న్యూస్:  పట్టణంలో పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఎక్కడా కూడా అపరిశుభ్రత లేకుండా చూడాలని సానిటరీ ఇన్స్ పెక్టర్ లను ఆదేశించారు సిద్దిపేట పట్టణ మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్.మంగళవారం తన కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు కమిషనర్ అశ్రిత్ కుమార్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయాన్నే పారిశుద్ధ్య కార్మికుల హాజరు తీసుకోగానే వెంటనే వార్డులలో పర్యటించాలని పర్యటిస్తూ ఎక్కడైనా పారిశుద్ధ్యపరమైన సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రతి ఇంటి నుంచి చెత్తను తడి,పొడి,హానికర చెత్తగా వేరు చేసి ఇస్తున్నారా లేదా అని పరిశీలించి ఎవరైనా అలా ఇవ్వనట్లయితే చెత్తను వేరు చేసి ఇచ్చే విధంగా వారికి అవగాహన సైతం కల్పించాలన్నారు.పట్టణంలో ఎక్కడా కూడా చెత్త కుప్పలు ఉండకుండా చూడాలని ఎవరైనా బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేస్తే సిసి కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.మందపల్లి, లింగారెడ్డి పల్లి,6 వార్డు స్వచ్ఛబడిలో ఇంట్లో నుంచి సేకరించిన తడి చెత్త ద్వారా తయారవుతున్న సేంద్రియ ఎరువు కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తయారవుతున్న సేంద్రియ ఎరువును రైతులకు,మొక్కలను పెంచే గృహ యజమానులకు విక్రయించాలని వాటిని సేంద్రియ ఎరువు కేంద్రాలలో ఉన్న రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు.పట్టణంలో మిగులు అభివృద్ధి పనులపై ప్రేరణతో చర్చించామని పట్టణంలో ఎవరు కూడా నీటిని వృధా చేయకుండా నల్లాలకు మోటార్ లను బిగించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎవరైనా మంచినీటి నల్లాలకు మోటార్ లు బిగించినట్లయితే చర్యలు తప్పమన్నారు.పట్టణ ప్రజలకు ప్రతిరోజు సరైన సమయంలో మంచినీటిని అందిస్తున్నామని దాంట్లో ఎలాంటి జాప్యం లేకుండా చూసుకోవాలన్నారు.పట్టణంలో నిర్మిస్తున్న నూతన గృహాల వారికి అనుమతులు ఉన్నాయా లేవా అని పరిశీలించాలని అనుమతులుకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని ఎవరు కూడా అనుమతులకు విరుద్ధంగా వెళ్ళవద్దని ఎవరైనా అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినట్లయితే చర్యలు తప్పమన్నారు.పట్టణంలో పలు రహదారుల వైపున ఉన్న ఫుట్ పాత్



లను కేవలం పాదాచారుల కొరకు నిర్మించామని ఫుట్ పాత్ లను ఆక్రమించి ఎవరైనా వ్యాపారాలు చేసినట్లయితే చర్యలు తప్పమన్నారు.ప్రజలంతా కూడా ఇంటి పన్ను,నీటి పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. రెవెన్యూ సిబ్బంది సైతం వంద శాతం ఇంటి పన్ను వసూలు అయ్యేలా శ్రమించాలని పన్ను వసూల్లో సిద్దిపేటను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలన్నారు.వ్యాపారస్తులు సైతం ట్రేడ్ లైసెన్స్ తీసుకొని వ్యాపారాలను నిర్వహించాలన్నారు.

# రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం  ఉపాధ్యక్షుడిగా సాయి బాషా



సంగారెడ్డి మేజర్ న్యూస్ :   సంగారెడ్డి పట్టణం ఐబి లోని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సాయి భాషను  పిఎంకె యువసేన నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సాయి భాషా  మాట్లాడుతూ నా పైన నమ్మకంతో ఈ బాధ్యతను ఇచ్చిన ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ గౌడ్ లకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల సమస్యలను అధికారులు, నాయకుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరిస్తానని కానీ ఎడల పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోని పిఎంకె యువసేన నాయకులు, జిల్లా విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**-డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్**



చిన్నకోడూరు, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటూ..ఆపదల్లో ఆదుకుంటుందని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీ నాగరాజు యాదవ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు సిద్దిపేట నియోజకవర్గంలో పలువురు లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతి పేదవాడి ఆరోగ్య సమస్యలపై ముందుండి అనారోగ్యంతో హాస్పటల్ చేరి ఆపరేషన్ల కోసం డబ్బులు చెల్లించలేని వారికి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎల్ఓసి ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేయిస్తున్నారని తెలిపారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి అవసరం ఉన్న పేదలు ఆపరేషన్ చేయించుకున్న వారు ఆసుపత్రికి సంబంధించిన పూర్తి బిల్లులు తీసుకొస్తే సీఎంఆర్ఎఫ్  ద్వారా సహాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు కసబోయిన రజిత,అజయ్, శ్రీకాంత్ ,గణేష్ ఉన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
13 నవంబరు 2024

# సమగ్ర కుటుంబ సర్వేపై సందేహాలు వద్దు: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ కులగణన సర్వేపై సందేహాలు, అపోహాలు అవసరం లేదని, ప్రజలు సర్వే ప్రక్రియలో భాగస్వాములై తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.మంగళవారం , కొల్చారం మండల కేంద్రంలో కుటుంబ సర్వేను సంబంధిత మండల అభివృద్ధి అధికారి, మండల విద్యాశాఖ అధికారి తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించిన సందర్భించి, పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎన్యూమరేటర్ లు నిర్వహిస్తోన్న సర్వే తీరును పరిశీలించి, ఈ ప్రక్రియను వేగవంతం

### కొల్చారం మండల కేంద్రంలో ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ పర్యవేక్షణ

చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సరైన విధంగా కుటుంబాల సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు. ప్రతి రోజూ సర్వే నివేదికలను సమర్పించాలని, రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని, కోడ్ ల వారీగా ప్రతి ఫార్మ్ ను క్షుణ్ణంగా, ఖచ్చితత్వంతో నమోదు చేయాలని



సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని, సర్వే మెటీరియల్ భద్రతకు స్ట్రాంగ్ రూంలను ఏర్పాటు చేయాలని, తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## షీ టీమ్ ఆధ్వర్యంలో రావూస్ హై స్కూల్ విద్యార్థినీ,విద్యార్థులకు అవగాహన



సిద్దిపేట:మేజర్ న్యూస్: అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని, విద్యార్థి దశలోని సమయం వృధా చేయవద్దని,సమయం ఎంతో విలువైనదని అన్నారు సిద్దిపేట మహిళా పోలీస్ స్టేషన్ సిఐ దుర్గా. మంగళవారం సిద్దిపేట పట్టణంలోని స్థానిక రావూస్ హై స్కూల్ లో విద్యార్థినీ,విద్యార్థులకు మహిళల రక్షణపై,గుడ్ టచ్,బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ సిఐ దుర్గ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం మహిళల,పిల్లల రక్షణకు పెద్దపీట వేస్తూ జిల్లా వ్యాప్తంగా అన్ని స్కూళ్లలో షీ టీమ్ ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేస్తూ అవగాహన కల్పిస్తున్నామన్నారు. అమ్మాయిలను ఎవరైనా అవహేళన చేసినా లేదా ఏ విధమైన ఇబ్బందులకు గురిచేసినా వెంటనే ఒక చిట్టి రాసి బాక్స్ లో వేయాలని సూచించారు.దాని సీక్రెట్ కి షీ టీమ్ బృందం వద్ద ఉంటుందని వారు వారానికి ఒకసారి వచ్చి బాక్సులు తెరిచి అందులో ఉన్న ఫిర్యాదులపై తగు చర్యలు తీసుకుంటారని సూచించారు.విద్యార్థినీ,విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి,షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి,షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాలపై ర్యాగింగ్,ఈవిటీజింగ్,పోక్సో,షీ టీమ్స్,యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు,నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్,మాటలు నమ్మవద్దని,సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని,మహిళల భద్రత తమ ముఖ్య బాద్యతని వివరించారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దని ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు.సెల్ ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిదని సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు కూడా ఉంటుందని దానికి అలవాటు పడి బానిసలు కావద్దని విద్యార్థి దశ చాలా కీలకమని కష్టపడే తత్వంతో కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని సూచించారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేసినా,అవహేళనగా మాట్లాడినా వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేశారని సమస్యలు పరిష్కరించుకొని చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ భరత్,అధ్యాపకులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ,మహిళా కానిస్టేబుళ్లు మమత,వీణకుమారి,కానిస్టేబుళ్లు ప్రవీణ్,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి అదనపు కలెక్టర్ మాధురి



గుమ్మడిదల మేజర్ న్యూస్:ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ మాధురి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు నల్లవల్లి గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె తనఖీ చేశారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమశాతాన్ని పరిశీలించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సదుపాయాలు, గోడౌన్లో గన్ని సంచులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ధాన్యం విక్రయ కేంద్రాల్లో రైతుల సమస్యలు తెలుసుకొని తగిన పరిష్కారాలు చూపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె రైతులకు సూచించారు.కార్యక్రమంలో తహశీల్దార్ గంగాభవాని,ఐకెపి సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం



రామాయంపేట మేజర్ న్యూస్ : మత్స్యకారుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని మత్స శాఖ సిబ్బంది అన్నారు.నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలోని బ్రాహ్మణ చెరువు,సోమాజి చెరువులలో 36,750 చేప పిల్లలను విడుదల చేశారు.ఈ సందర్భంగా మత్స శాఖ సిబ్బంది మాట్లాడుతూ మత్స్యకారుల కు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుందని మత్స్యశాఖ సిబ్బంది తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమ లింగారెడ్డి,ఎ ఈ ఓ రాజు,మత్స్యశాఖ సిబ్బంది డేవిడ్ రాబర్ట్,మల్లేశం,జయరాజ్ చల్మెడ గ్రామ గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం










జహీరాబాద్, మేజర్ న్యూస్ : ఆత్మీయ పలకరింపులతో ఆహ్లాదంగా మారిన ఏం అర్ ఎచ్ ఎస్ పాఠశాల ఆత్మీయ పలకరింపులు, అన్యోన్యత భావంతో నాటి మాటల స్మృతులను నేడు గుర్తు చేసుకోవడంతో పాటు 35 సంవత్సరాల తర్వాత నాటి మిత్రులతో కలిసి 10వ తరగతి (1988-1989) పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పాఠశాలలో గత 35 సంవత్సరాల క్రితం పూర్తి చేసుకున్న పదవ తరగతి విద్యార్థులు నేడు మళ్లీ కలిసి నాటి మధురస్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీనివాస్ సులక్షిణి, పింకీ, అర్పణ, మధులత, బాబర్, భారత్ కుమార్, రషీద్, జాన్ వెస్లి, ఆశీర్వాదం నివేదిత నైమతుల్ల జమీర్, ఫజ్లు, శైలజ, ఖరీంల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ కలిసి ఘనంగా సన్మానించిన అనంతరం బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ పాఠశాల యొక్క నినాదం మానవ సేవయే మాధవ సేవ, అనే స్ఫూర్తితో ముందుకు వెళుతున్నట్లు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# డివిజన్ సాధనకై ప్రజా సంకల్ప దీక్షకు ఇంటికొక్కరు తరలిరండి

### :జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల : చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఈ నెల ఈనెల 30వ తేదీన జరిగే ప్రజా సంకల్ప దీక్షకు ఇంటికొకరు తరలిరావాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం నిర్వహించిన జేఏసీ సమావేశంలో జేఏసీ సభ్యులకు దీక్ష విజయవంతనికి పలు సూచనలు చేస్తూ సభ్యుల నుండి అభిప్రాయాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ డివిజన్ ఆకాంక్ష నెరవేర్చడం కోసం జరిగే ప్రజా సంకల్ప దీక్ష విజయవంతం కోసం డివిజన్ స్థాయి జేఏసీ కమిటీలు మండల స్థాయి కమిటీలు, ప్రజాసంఘాలు, కుల సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తక్షణమే బాధ్యతలు చేపట్టి దీక్ష విజయవంతనికి ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పుర్మ ఆగంరెడ్డి, కామిడి జీవన్ రెడ్డి, అంకుగారి శశిధర్ రెడ్డి, అందె అశోక్, అందె బీరయ్య, ఒగ్గు రాజు, మల్లిగారి యాదయ్య, భూమిగారి మనోహర్,



ఆడెపు నరేందర్, మ్యాక మల్లేశం, బుట్టి సత్యనారాయణ, బుట్టి భిక్షపతి, ఆది శ్రీనివాస్, మంజే మల్లేశం, అవుశర్ల యాదయ్య, చెరుకు రమణా రెడ్డి, పందిళ్ల నర్సయ్య, కరెడ్ల రఘుపతిరెడ్డి, పిల్లి చంద్రం, దాసరి శ్రీకాంత్, కొండపాక భిక్షపతి, సుందరగిరి భాస్కర్, పాకాల ఇసాక్, ఈరి భూమయ్య, చందా శ్రీకాంత్, రామగళ్ల నరేష్, గోపు ఆరోగ్య రెడ్డి, బండి శ్రీనివాస్, వెంకటాద్రి, పోతుగంటి ప్రసాద్, మోకు ఉదయ్ రెడ్డి, పాస్టర్ మోజోస్, వెలుగల శ్రీనివాస్, అంబటి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి 2వ మహాసభ

రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం ఏఐటియుసి రెండవ మహాసభలు జిల్లా ప్రధాన కార్యదర్శి సభాధ్యక్షులు అయ్యవారి లక్ష్మణ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ కార్మికుల సమస్యల పట్ల విఫలమయ్యారన్నారు. బీడీ కార్మికుల కంపెనీలను తరలించే ప్రయత్నం మానుకొని. జీఎస్టీ వ్యవస్థను తగ్గించిబీడీ కార్మికుల ఆర్థిక అభివృద్ధికిసహకరించాలన్నారు.అనంతరం బీడీ కార్మిక జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ అధ్యక్షురాలుగా జీడి బాల్ లక్ష్మి,ఉపాధ్యక్షులు




సంతోష,ప్రధానకార్యదర్శి అయ్యవారి లక్ష్మణ్, సాయక కార్యదర్శి అయ్యవారి విష్ణు, కోశాధికారి తిరునహరి భాగ్య, ఏఐటీయుసి రాష్ట్ర నాయకులుయూసఫ్, యేసు రత్నం, కేశవులు, నందం,అక్కిరెడ్డి రాజిరెడ్డి,కిష్టాపురం లక్ష్మణ్, ముక్రంవెంకటరాజ్యం,తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారంలో కలెక్టర్ రాహుల్ రాజ్

## సమగ్ర సర్వే పరిశీలించిన కలెక్టర్. సర్వే వివరాలు గోప్యంగా ఉంచాలి



కొల్చారం మేజర్ న్యూస్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే లో భాగంగా మెదక్ జిల్లా కొల్చారం మండలం లో వీధుల్లో తిరుగుతూ సర్వే పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్ సర్వే జాగ్రత్తగా చేయాలని సర్వే చేయడంలో తగు జాగ్రత్త లు తీసుకొని. సర్వే వివరాలు జాగ్రత్తగా ఉంచాలని. రోజుకు 10 కుటుంబాల వివరాలు సేకరించాలని.బుక్లెట్లో ఉన్నటువంటి నిబంధన ప్రకారం సర్వే చేయాలని చెప్పారు సర్వే చేస్తున్న సమయంలో ఇతరులను అనుమతి ఇవ్వద్దని చెప్పారు.ఈ సర్వే పట్ల అర్హులకు మేలు కలుగుతుందని వివరించారు. సర్వే అనంతరం మండల ఎంపీడీవో కార్యాలయంలో నీ కంప్యూటర్లో భద్రపరచాలని. తెలిపారు.కలెక్టర్ రాహుల్ రాజు తో పాటు మండల ఎంపీడీవో కృష్ణవేణి కొల్చారం గ్రామ పంచాయతీ సెక్రెటరీ అంజయ్య ఎంఈఓ సత్యనారాయణ తో పాటు సర్వే నిర్వహిస్తున్నటువంటి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ మెదక్ లో ఉద్యోగాలు

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ మెదక్ లో స్టెనో/టైపిస్ట్- 1,రికార్డు అసిస్టెంట్ -1, ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, 13-11-2024 వ తేదీ నుంచి 23-11-2024 వ తేదీ వరకు దరఖాస్తును నేరుగా రిజిస్టర్ పోస్టు లేదా కొరియర్ ద్వారా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెదక్ కోర్టు సముదాయంలో అందించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మి శారద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.స్టెనో టైపిస్ట్ పోస్ట్ కు18 సంవత్సరాల నుండి 34 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని, ఎస్సీ ,ఎస్టీ,బి సి డబ్ల్యూ ఎస్ అభ్యర్థులకు ఐదు సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాలు, ఎక్స్ సర్వీస్ మెన్ కు 12 సంవత్సరాల వయసు సడలింపు ఉంటుందన్నారు. గుర్తింపు పొందిన విద్యాలయం నుంచి డిగ్రీ కలిగి ఉండి, ఇంగ్లీష్ షాట్ హాండ్ లో 120 డబ్ల్యు.పి.ఎం స్పీడ్ లేదా ఇంగ్లీష్ హయ్యర్ గ్రేట్ టైపు రైటింగ్ లో 45 డబ్ల్యు.పి.ఎం స్పీడ్ కలిగిన వారు అర్హులన్నారు.రికార్డ్ అసిస్టెంట్ పోస్ట్ కు పదవ తరగతి విద్యార్హత కలిగి ఉండాలని ,18 సంవత్సరాల వయసు నుంచి 34 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని, వయసు సలింపు పై విధంగా అర్హులవుతారు అన్నారు. వచ్చిన దరఖాస్తుల (స్క్రూటీని అనంతరం ఈనెల 30న హాల్ టికెట్లు అందజేస్తారని,7-12-2024 రోజున రాత పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు పూర్తి
చేసిన దరఖాస్తు ఫారం తో పాటు ఓసి, బీసీ అభ్యర్థులు 800 రూపాయలతో డీడిని, ఎస్సీ ఎస్టీ కేటగిరి అభ్యర్థులు 400 రూపాయల డిడిని" ద సెక్రెటరీ డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెదక్"(the secretary district legal services authority Medak) పేరుమీద పంపాలన్నారు.మరిన్ని వివరాల కోసం (https://medak. dcourts.gov.in) సంప్రదించాలన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం :ఆర్డీవో రవీందర్ రెడ్డి

## ఆర్డీవో, ఎమ్మెల్యే,కమిషనర్ హామీల మేరకు నిరసన ధర్నా విరమించిన కార్మికులు

జిన్నారం మేజర్ న్యూస్:పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు ఓపెన్ డ్రైనేజీలో పడి లంబాడి నరసింహ పారిశుద్ధ్య కార్మికుడు మృతి చెందిన సంఘటన పై తోటి పారిశుధ్య కార్మికులు కార్మిక సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ ధర్నాకు దిగారు.బొల్లారం మున్సిపల్ పాత కార్యాలయం ప్రధాన చౌరస్తాలో మంగళవారం ఉదయం మున్సిపాలిటీ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు వారికి మద్దతుగా కార్మిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున రెండు





గంటల పాటు నిరసనలు వ్యక్తం చేస్తూ ధర్నా చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనకారులు డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. మృతిచెందిన కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.నిరసన కారులో ధర్నా విషయం తెలుసుకున్న ఆర్డీవో రవీందర్ రెడ్డి ధర్నా ప్రదేశాన్ని సందర్శించి మాట్లాడారు. ప్రభుత్వం తరపున బాధితుడు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ మేరకు స్థానిక నాయకులు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డి అధికారులతో కలిసి ఆర్డీఓ తో చర్చించారు. కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం అందిస్తామన్నారు.అదేవిధంగా మున్సిపాలిటీ నుంచి వచ్చే బెనిఫిట్స్ అందేలా చూస్తామన్నారు. రిపోర్టును అడిషనల్ కలెక్టర్కు అందజేస్తానన్నారు. అనంతరం కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తో ఫోన్లో ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఎమ్మెల్యే జీఎంఆర్ కమిషనర్, కలెక్టర్ తో మాట్లాడి బాధిత కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ వచ్చేలా కృషి చేస్తామన్నారు.ఈ మేరకు మున్సిపల్ కౌన్సిల్లో ఆమోదం తెలుపుతూ తీర్మానాన్ని చేయాలని సూచించారు. ఆర్డీఓ, ఎమ్మెల్యే హామీల మేరకు నిరసనకారులు నిరసన ధర్నా విరమించారు. ప్రధాన చౌరస్తాలో నిర్వహించిన ధర్నాతో రెండు గంటలపాటు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ మంగతాయారు, సీఐ ఏ. గంగాధర్,ఎస్ ఐ ఎన్. రాములు, మున్సిపల్ మేనేజర్లు మల్లికార్జున్, నిర్మలారెడ్డి, ఆర్ ఐ జయప్రకాష్ నారాయణ, ఆర్ ఓ నర్సింలు, కౌన్సిలర్లు సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్,సిఐటియు నాయకులు నాగేశ్వరరావు, స్థానిక నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి, కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, రాజ్ గోపాల్,టి.భాస్కర్, జై భీమ్ సంఘం నాయకులు, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, పారిశుద్ధ్య కార్మికులు స్థానికులు పాల్గొన్నారు.



# సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన ఎంపీడీవో



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని వల్లపట్ల గ్రామంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను మంగళవారం మండల ఎంపీడీవో రామ్మోహన్ తమ సిబ్బందితో కలిసి పరిశీలించారు. సర్వే నిర్వహించే ఎన్యుమనేటర్లకు సర్వే పట్ల తగు సూచనలు సలహాలు అందించారు. అంతకుముందు మండలంలోని రేబర్తి గ్రామంలో పి ఎస్ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యం కాంట్ ఆయన వద్దను వెంటనే లారీల ద్వారా పంపించాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యం 16% లోపుగా తేమశాతం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. 16% లోపు ఉన్న వరి ధాన్యానికి ఎలాంటి కట్టింగ్ లేకుండా క్వింటాలకు 2,320 రూపాయల మద్దతు ధర ప్రభుత్వం చెల్లిస్తుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ భాస్కర్, ఎన్యూమనేటర్స్ మాధవ్,కిరణ్,చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్ : మండలంలోని తోర్నాల గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ



విస్తరణ అధికారిని ఏఈఓ అనూష మంగళవారం సందర్శించారు. సందర్భంగా ఏ ఈ ఓ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకూడదు అన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కల్పించే మద్దతు ధరకు రైతులు కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలి -సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను



చిన్నకోడూరు, మేజర్ న్యూస్ : యువత మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను తెలిపారు. మండల కేంద్రమైన చిన్నకోడూరులో సోమవారం రాత్రి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కో టిక్స్ డాగ్స్ తో అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై రైడ్ చేసి రూ.6 వేల విలువ గల మద్యం సీసాలను, ఎలాంటి పత్రాలు లేని 45 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు.ఈ సందర్భంగా సీఐ శ్రీను మాట్లాడుతూ... మద్యం తాగి వాహనాలు నడప వద్దని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జరిమానాలతో పాటు జైలు శిక్ష ఉంటుందన్నారు. వివాహనదారులు ఆర్సీ, ఇన్సూరెన్స్,డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు భారంగా కాకుండా బాధ్యత గా భావించి హెల్మెట్ ధరించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.తెలియని పరిచయం లేని వారికి ఇల్లు కిరాయికి ఇవ్వొద్దని,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ..ఎలాంటి ఓటిపిలు చెప్పొద్దన్నారు. నేను సైతం అనే కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకొచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ, రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి

### -దళారులను నమ్మి మోసపోవద్దు : మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి



గజ్వేల్ మేజర్ న్యూస్ :-సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించాలని వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ లతో కలిసి మంగళవారం మున్సిపల్ పరిధిలోని జాలిగామ రోడ్డులోని శ్రీ వాసవి జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడారు. నాణ్యమైన పత్తికి రూ 7521/బి వరకు సిసిఐ కొనుగోలు చేస్తుండగా, సిసిఐ నిబంధనల మేరకు అన్నదాతలు కొనుగోలు కేంద్రాలకు పత్తిని తరలించి ఆర్థికంగా ప్రయోజనం పొందాలని సూచించారు. ఆలాగే అధికారులు వరి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని కోరారు. అయితే రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తున్నందున కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం కూడా విక్రయించాలని స్పష్టం చేశారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందనే లక్ష్యంతో చర్యలు తీసుకుంటూ వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. ఐకెపి, మార్క్ ఫెడ్, సీసీఐ ద్వారా రైతులు పండించిన పంటలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు చేస్తు%శీ%డగా, రైతులకు అవసరమైన చోట ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ 500 ల బోనస్ వర్తించే విధంగా చూడాలని వివరించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ సెక్రటరీ జాన్ వెస్లీ, ఏఎంసి డైరెక్టర్లు మహంకాళి శ్రీనివాస్ గుప్త, ఉప్పల శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, డాక్టర్ వహీద్ ఖాన్, నర్సి%శీ%హరెడ్డి, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మైనార్టీ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అస్గర్, మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి, నేతలు గాడిపల్లి శ్రీనివాస్,



రమేష్ గౌడ్, ఆరోగ్య రెడ్డి, శివారెడ్డి, సురేష్, నిర్వాహకులు అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, సూర ఆంజనేయులు గుప్త తదితరులు పాల్గొన్నారు.

# రక్తం ఏరులై పారుతుంది

### -మురికి కాలువల నిల్వడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు

### - పట్టించుకునే నాదుడు కరువు





కంగ్టి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కంగ్టి గ్రామంలోని ఎస్సీ కాలనీలో రక్తం ఏరులై పారడంతో ఆ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రక్తం నిత్యం ఎస్సి కాలనీ లో 6 నెలల నుంచి మురికి కాలువలు క్లీన్ చేయలేదు. రక్తం మురికి కాలువల ద్వారా ఇండ్ల ముందు రక్తం నిలువ కావడంతో మురికి వాసన నిత్యం వస్తుందని, పలు మార్లు పంచాయతీ అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని ఆ కాలనీ వాసులు తమ ఆవేదన సూర్య మేజర్ న్యూస్ కు తెలిపారు. ఇప్పటి వరకు పంచాయతీ అధికారి ఏవరో మాకు తెలియదని ఆ కాలనీ నివాసి సిమోన్ అంటున్నారు. ఎందుకంటే ఇప్పటి వరకు ఆ కాలనీలో మురికి కాలువలు చెత్త చెదారంతో నిండి పోయింది. కాని అక్కడికి అధికారులు వెల్లరు, ఎవ్వరు వెల్లి ఎస్సి కాలనీ వాసులు సమస్యలు పరిష్కారిస్తారని ప్రశ్నలు వెల్లువెత్తున్నాయి. ఈ విషయంపై మండల అధికారులు స్పందిస్తారో..? జిల్లా అధికారులు ఏ విధంగా స్పందిస్తారో అప్పటి వరకు వేచి చూడాల్సిందే..?

# పిఆర్టియు తరపున నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ పుస్తకాల పంపిణీ




రేగోడు సూర్య- మేజర్ న్యూస్: రేగోడు మండల వనరుల కేంద్రంలో మంగ్నళవారం రేగోడు మండల టీఎస్ పిఆర్టియు ఆధ్వర్యంలో రేగోడు మండలానికి వచ్చిన 2024 నూతన ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులకు సర్వీస్ పుస్తకాలు, ఎంప్లాయ్ ఐడి లను మంగ్నళవారం రేగోడు మండల విద్యాధికారి గ్నురార్నథ్, గ్నజ్వాడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రేమ్ కుమార్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రేగోడు మండల పిఆర్టియు అధ్యక్షులు అంజిబాబు మాట్లాడుతూ పిఆర్టియు టిఎస్ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంటెస్ట్ చేస్తున్న పిఆర్టియు బలపరిచిన అభ్యర్థి వంగ్న మహేందర్ రెడ్డికి కానుకగా నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ పుస్తకాలు అందజేయడం జరిగిందని అన్నారు. నూతనంగా రేగోడు మండలానికి విచ్చేసిన ఉపాధ్యాయులందరికీ ఎంప్లాయి ఐడీలు, సర్వీస్ బుక్స్ అందించి ప్రాన్, ఏపీజేఎల్ఐ ఐడి నంబర్లను దగ్నరుండి టీఎస్ పిఆర్టియు యూనియన్ అందిస్తుందని అన్నారు. నూతన ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులకు పిఆర్టియు టీఎస్ సభ్యత్వం అందజేయడం జరిగిందని, తెలిపారు. ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు ఉన్న వెన్నంటే ఉండి అన్ని సమస్యల పరిష్కారం ని పిఆర్టియు యూనియన్ కృషి చేస్తుందని మండల అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేగోడు మండల పిఆర్టియు ప్రధాన కార్యదర్శి రాజు, రాష్ట్ర బాధ్యులు బసవరాజ్, జిల్లా బాధ్యులు వెంకటనాజర్, మండల బాధ్యులు పరిపూర్ణం ,సంజీవులు, రమేష్ అల్లాదుర్గం మండల పిఆర్టియు అధ్యక్షులు జనార్ధన్,నూతన ఉపాధ్యాయులు,నరేష్, ఆదిత్య,రాజకుమారి, స్రవంతి, అనూష ,మమత, చంద్రకళ ,సుశానా సందీప్, సుధాకర్, రాజు, పూజ, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రాంథాలయ చైర్మన్ జీ అంజయ్యకు

### ఘనంగా సన్మానించినా మాజీ ఎంపిటిసి పండరి నాయకులు మక్సుద్



రాయికొడ్,11(తెలుగు ప్రభ) మండల కేంద్రంలోని నాగ్వార్ గ్రామములో సోమవారం నాడు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామ ప్రజలు,అందులో భాగ్నంగా రాయికొడ్ మండల ఇటికేపల్లి మాజీ ఎంపిటిసి పండరి నాయకులు మక్సుద్ గ్రాంథాలయ చైర్మన్ జీ అంజయ్య గారికి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు మరియు సన్మాన కార్యక్రమానికి హాజరైన పండరికి మరియు మక్సుద్ కు జిల్లా గ్రాంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య గారికి సన్మానం చేశారు

# పేట మల్లెచెరువులో చేప పిల్లల విడుదల

### - రాష్ట్రంలో మత్స్యకారులకు ప్రభుత్వ సౌకర్యాలు

-

### కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కాంగ్రెస్ నాయకులు మత్స్యశాఖ ముదిరాజ్ సంఘం. నాయకులు

రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండల కేంద్రంలో మల్లె చెరువులో ముదిరాజ్ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో చేప పిల్లలు చెరువులో వదిలే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేప పిల్లలు వదలడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మత్స్యకారుల సంక్షేమానికి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి చెరువులో చేప పిల్లలు ఉచితంగా ఇచ్చి మత్స్యకారుల సంక్షేమానికి అన్ని విధాలుగా సహకరిస్తున్నారని పేర్కొన్నారు. మత్స్యకారుల అభివృద్ధి చెందాలనె ఉద్దేశంతోనే ఈ కార్యక్రమంలో ప్రతిసారి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పేర్కొన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు, కౌన్సిలర్లు దేమే యాదగిరి. సుందర్ సింగ్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్,కుమార్ సాగ్నర్,



ఎనిశెట్టి అశోక్ రేవెల్లి వినయ్ సాగ్నర్. ముదిరాజ్ సంఘం నాయకులు అధ్యక్షులు దేవుని సర్వయ్య,పోచమ్మల సిద్ధిరాములు,ఉపాధ్యక్షులు రెడ్డబోయిన నరేష్,కోశాధికారి దేవుని నర్సింలు, ప్రధాన సలహాదారులు అక్కల మల్లేశం,భూమ రమేష్, బండి ఆనంద్, రొయ్యల కిషన్,భూమ కిషన్,పుట్టి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నిరసన వ్యక్తం చేసిన రెవెన్యూ అధికారులు



రేగోడు సూర్య- మేజర్ న్యూస్: ఫార్మ సిటీ భూసేకరణలో భాగ్నంగా ప్రజాభిప్రాయ సేకరణ కై వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్, కాడా ప్రత్యేకాధికారి తహసిల్దార్ లపై సోమవారం జరిగిన దాడిని ఖండిస్తూ మంగ్నళవారం రేగోడు తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నరేష్, ఆర్ఐ ఫెరోజ్, కార్యాలయ సిబ్బంది తో కలిసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.

# కేటీఆర్ ప్రోద్బలంతోనే కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడులు

- దాడి చేసిన వారు ప్రతిపక్ష నాయకులకు సన్నిహితులు
- ఫోన్ సంభాషణలతో బయటపడ్డ బిఆర్ఎస్ కుట్ర
- అసలు దొంగ కేటీఆర్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి
- బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో విధి నిర్వహణలో ఉన్న వ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మరియు ఇతర అధికారులపై కెటిఆర్ ప్రోద్బలంతోనే బిఆర్ఎస్ నాయకులు దాడి చేశారని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాశాల యుగంధర్ గౌడ్ అన్నారు. దాడి చేసిన బిఆర్ఎస్ నాయకులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాచాల మాట్లాడుతూ .. నిన్న అధికారులపై జరిగిన పాశావిక దాడి ముందస్తు పథకం ప్రకారమే చేసిన దాడిగా చూడాలని అన్నారు. అధికారులపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడిచేయడంగానే పరిగణించాల్సి వస్తుందని చెప్పారు. దోషులతో పాటు వారి వెనక ఉన్న పార్టీ పెద్దలను శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజల ధ్యాఎష్టి మరల్చేందుకు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు అష్ట కష్టాలు పడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ హైదరాబాదును డ్రగ్స్ ఫ్రీ నగరంగా చేయాలని సంకల్పించడంతో డ్రగ్స్ దొరకక కేటీఆర్ పిచ్చిపట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కొడంగల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం కావడంతో ఉద్యోగులను అడ్డంపెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ అనిశ్చితి సృాఎష్టించి లబ్ది పొందాలని బిఆర్ఎస్ పార్టీ కుట్రచేయడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. దాడికి పాల్పడిన వ్యక్తి సురేష్ ఫోన్ నుంచి పట్నం నరేందర్ రెడ్డికి, కేటీఆర్ కి అనేకసార్లు ఫోన్ కాల్స్ వెళ్లడం పలు అనుమానాలకు దారి తీస్తుందన్నారు సమగ్ర కుల గణనను అడ్డుకోవాలని బీఆర్ఎస్, బిజెపి నాయకులు కుట్రపూరిత విధానాన్ని అవలంబిస్తున్నారని అన్నారు. సమగ్ర సర్వేకు ఎవరు అడ్డువచ్చినా సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, నాయకులు సాయిబాబా,రాఘవేందర్ ,నగేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## పేదలకు అరుంధతి ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలు
## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి అరుంధతి ఆసుపత్రి లో వైద్య చికిత్స పొందుతున్న మౌలాలికి చెందిన ఓ తెలుగు దినపత్రిక విలేఖరి లక్ష్మా రెడ్డిని మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పరామర్శించారు. బాధి తుడు ఆరోగ్య పరిస్థితిని అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి ఉచి తంగా మెరుగైన వైద్య సేవలు అందజేయా లని ఎమ్మెల్యే, తన ఆసుపత్రికి చెందిన వైద్యు లను ఆదేశించారు. బాధితుడు త్వరగా కోలు కోవాలని ఆయన ఆకాక్షించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తమ తల్లి అరుంధతీ పేరిట ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రిలో పేదలకు ఉచితంగా వైద్య సేవ లను అందచేస్తున్నా మని,ఈ అవకాశాన్ని దీనిని ప్రజలు అందరూ సద్విని యోగం చేసు కోవాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కోరారు. తనకు మెరుగైన వైద్యచికిత్స అందచేస్తున్నం దుకు అరుంధతి ఆసుపత్రి వైద్యులకు, సహక రించిన మల్కాజి గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి, ఈ సందర్భంగా బాధితుడు లక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# పెట్టుబడులపేరుతో వేల కోట్లు మింగిన తన్విత రియల్ సంస్థపై చర్యలు తీసుకోవాలి

## కేంద్రం మంత్రి, డిజిపికి ఫిర్యాదు చేసిన మాతంగి



హైదరాబాద్/మేజర్ న్యూస్ : రియల్ ఎస్టేట్ లో పెట్టుబడుల పేరుతో పేదల నుండి వేలకోట్లు దోసుకున్న తన్విత అమర్ సంస్థల పై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని అరుంధతీయ అసహాయ వృా ఎద్దుల సేవాసంగం, అధ్యర్యంలో. వ్యవస్థాపక అధ్యక్షులు. మాతంగి హనుమయ్య. కేంద్రం, హోమ్ శాఖ, సహాయ మంత్రి. బండి సంజయ్ కి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర, డి జి.పి. కి పిర్యాదు చేసారు. తన్విత సంస్థ మేనేజంగ్ డైరెక్టర్. కోన నర్సిరెడ్డి, అతని ప్రధాన అనుచరులు. సాయిని ఈశ్వర్, అతని భార్య, ఎక్సయస్ ఉద్యోగి సుమలత లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన సుమారు పెద, మధ్య తరగతి ప్రజలనుండి, రియల్ ఎస్టేట్స్ లో పెట్టు బడి పెడితే అధిక లాభాల పేరుతో వేలకోట్లు దండుకుని ప్రజలను ముంచారాని మాతంగి ఆవేదన వ్యక్తం చేసారు. బాధితులకు డబ్బులు అప్పగిస్తామని కోర్ట్ ద్వారా బెయిల్ పై వొచ్చి, బాధితుల పైనే బెదిరింపులకు దిగుతూ న్నారని కేంద్రం మంత్రికి చేసిన పిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు సైతం నిందితులకే కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు

# బీసీ డెడికేటెడ్ కమిషన్‌ను కలిసిన మన ముదిరాజ్ సంఘం నేతలు.నాయకులు చొప్పరి శంకర్



హైదరాబాద్/ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో, బీసీ జనాభాలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజు సామాజిక వర్గానికి ప్రభుత్వం చేపడు తున్న కులగన ణలలో, బీసీ కమిషన్ ద్వారా న్యాయం చేయాలని మన ముదిరాజ్ మహాసభ. అధ్యక్షులు చొప్పరి శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ కులగణనపై నియమించిన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బి వెంకటేశ్వర్లు ఐఏఎస్, కార్యదర్శి సైదులు, ఎంబి సి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆలోక్ కుమార్ లను కలిసి తమ డిమాండ్లను ఎకరువు పెట్టారు. ఇదే విషయాన్నీ అనేక సందర్భల్లో రాష్ట్ర ప్రభుత్వానికి తమ సామాజిక వర్గం తెలియచేయడం జరిగిందని చొప్పరి గుర్తు చేశారు.ఇదే అంశాన్ని మంగళవారం మాసబ్ ట్యాంక్ లోని డిఎస్ఎస్ భవన్ లో నిర్వహించిన, కుల గణన, స్థానిక, సంస్థ ఎన్నికల్లో రిజర్వేషన్లపై బహిరంగ విచారణలో, మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ రాష్ట్ర కార్యవర్గం, కమిషన్ చైర్మన్ ను కలిసి, గత నాలుగు దశాబ్దాలకు పైగా ముదిరాజులు రాష్ట్రంలో ఎదుర్కొంటున్న స్థితిగతులతో పాటు బీ.సీ. డీ, నుండి బీ.సీ.ఏ.లోకి మార్చే అంశాన్ని, కమిషన్ చైర్మన్ కు వారు వివరించారు. గతంలో వై.యస్. రాజశేఖర్ రెడ్డి హయంలో అమలు చేసిన, జీవో. నెంబర్.15ను యధావిధిగా కొనసాగించాలని మన ముదిరాజ్ మహాసభ నేతలు విజ్ఞప్చేశారు.

# యుజీడీ పనులకు నిధులు కేటాయించాలి

## కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ పైప్ లైన్ పనులకు నిధులు కేటాయించాలని కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మి కోరారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఖైరతాబాద్ లోని జలమండలి కార్యాలయా నికి వెళ్లి జలమండలి మేనేజింగ్ డైరక్టర్ కె. అశోక్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ...డివిజన్ పరిధిలోని వాజ్ పేయ్ నగర్ సెక్షన్, డిఫెన్స్ కాలనీ సెక్షన్ లలో అండర్ డ్రైనేజీ పైప్ లైన్ పనులకు గతంలోనే తాను ప్రతిపాదనలు అందచేశానని, ఇకనైనా బడ్జెట్ శాంక్షన్ ఇవ్వాలని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి, బడ్జెట్ కొరత వల్ల అన్ని పనులకు ఇప్పుడు బడ్జెట్ ఇవ్వలేమని, విడుతల వారీగా, నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి తెలిపారు

# అప్పుల బాధ తాళలేక వ్యక్తి అదృశ్యం



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : అప్పుల బాధతో తాళలేక వ్యక్తి ఇంటి నుంచి కనిపించకుండా వెళ్లిపోయిన సంఘటన పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. దర్యాప్తు అధికారి ఎస్సై వెంకటకృాఎష్ణ తెలిపిన వివరాల ప్రకారం సనత్ నగర్ కి చెందిన గుంటి ఝాన్సి ఇచ్చిన పిర్యాదు ప్రకారం తన భర్త జి. కృాఎష్ణా (25) పంజాగుట్ట లోని సోనాభాయ్ ఆలయం సమీపంలో జీరాక్స్ షావు ను నిర్వహిస్తూ వుండేవాడు అని తెలిపింది.కాగా కృాఎష్ణా ఎప్పటి లాగానే ఈ నెల 11 వ తేదీన ఉదయం ఇంటి నుంచి షావు కి బయలు దేరి వెళ్ళాడు. ఆ రోజు రాత్ర షావు ఇంటికి రావాల్సిన వ్యక్తి ఇంటికి రాకపోవడం తో పాటు అతని ఫోన్ కాల్ చేసేందుకు ప్రయత్నించగా అతను తన షావు కి తాళం వేసి అందులోనే తన పొన్ నీ వదిలి వెళ్లినట్లు తెలిసిందని ఝాన్సి తన ఫిర్యాదులో పేర్కొంది.కాగా కృాఎష్ణా అప్పుల బాధ ఎక్కువగా అవడం వల్ల ఇంటి నుంచి వెళ్ళిపోయినట్లుగా అమే అనుమానం వ్యక్తం చేసింది.దీంతో ఝాన్సి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకట కృాఎష్ణ తెలిపారు.

# డిసెంబర్ 6 నుంచి కేసీఆర్ అవినీతిపై పాదయాత్ర

## పాదయాత్రతో కెసిఆర్ అవినీతిని ప్రజల్లో ఎండగడతాం

### తెలంగాణ రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ వెల్లడి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గత 10 ఏళ్ల పాలనలో కెసిఆర్, వారి కుటుంబం చేసిన అవినీతి అక్రమాలపై డిసెంబర్ 6 నుంచి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రను చేపడుతున్నామని తెలంగాణ రక్షణ సమితి (టిఆర్ఎస్ డి ) వ్యవస్థాపక అధ్యక్షుడు నరాల సత్యనారాయణ వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచర్ల మంజుషా, మహిళా అధ్యక్షురాలు మైలా సురేఖ లతో కలిసి ఆయన మాట్లాడారు. పాదయాత్రతో కెసిఆర్ కుటుంబం అవినీతిని ప్రజలకు వివరిస్తామని అన్నారు. ఈ పాదయాత్ర భద్రాచలం నుండి ప్రారంభించి చిలుకూరు బాలాజీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ముగిస్తామని వెల్లడించారు. కెసిఆర్ అవినీతి పాలనతో రాష్ట్ర తలసరి ఆదాయం తగ్గిందన్నారు. ప్రతి ఒక్కరి తలపై రెండు నుంచి మూడున్నర లక్షల అప్పు మిగిల్చాడని తెలిపారు. బంగారు తెలంగాణ పేరుతో వేలకోట్ల విధ్వంసానికి పాల్పడి అప్పుల తెలంగాణగా మిగిల్చాడని పేర్కొన్నారు. కెసిఆర్ అవినీతిపై ప్రస్తుత ప్రభుత్వం సిబిఐ , ఈడి దర్యాప్తులకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి పోచబోయిన రేఖ, జాయింట్ సెక్రెటరీ కొత్తపల్లి శారద , కార్య వర్గ సభ్యులు మంద లావణ్య, వల్లూరి శ్రీలత , గద్దెల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతం పూజ

**- రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు - భారీగా పాల్గొన్న హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు**



కోహెడ మేజర్ న్యూస్ :హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు హుస్నాబాద్ ప్రజల సంక్షేమం కోసం శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, కార్యకర్తలు ,ముఖ్య నేతలు పాల్గొన్నారు.శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతం అనంతరం కరీంనగర్ , సిద్దిపేట జిల్లా కలెక్టర్లు పమేలా సత్పతి, మిక్కిలినేని మను చౌదరి, అడిషనల్ కలెక్టర్లు హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ ,ఇతర ముఖ్య నేతలు వేలాది గా హుస్నాబాద్ ప్రజలు పాల్గొని భోజనాలు స్వీకరించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా ఏకాదశి పర్వదినాన నియోజకవర్గ ప్రజలంతా సర్వేజనా సుఖినోభవంతు అందరూ బాగుండాలని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో నిర్వహించుకున్నమన్నారు.ప్రజలంతా వచ్చి సత్యనారాయణ స్వామి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.. వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.రాబోయే కాలంలో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా పాడి పంటలతో మంచి వర్షాలతో ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ సత్యనారాయణ స్వామి వారిని వేడుకున్నారు.



# ప్రత్యామ్నాయ రహదారుల ప్రతి పాదన



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : నేషనల్ హైవే అధికారులతో కలిసి మంగళ వారం రోజున కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు మను చౌదరి,మెదక్ ఎంపీ రఘునందన్ రావు నూతన ప్రతిపాదిట సూర్యాపేట సిరిసిల్ల జాతీయ రహదారి 365 బి వలన ప్రభావితమవుతున్న సిద్దిపేట సమీపంలో మరిపడగా , పరిసర 7 గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారి నిర్మాణ డిపిఆర్ ను తయారుచేసిన ఏజెన్సీ ప్రతినిధి మురళి ప్రొజెక్టర్ ద్వారా దుద్దెడ నుండి సిరిసిల్ల వరకు ప్రతిపాదిత రహదారి మ్యాప్ ను చూపించి వివరించారు. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ దుద్దెడ నుండి రామంచ వరకు పల్లెటూర్ల మీదుగా వెళ్తున్న ప్రతిపాదిత రోడ్డు పై రైతులు అభ్యంతర వ్యక్తం చేస్తున్నందున 3 ప్రత్యామ్నాయ రహదారులను ప్రతిపాదిస్తున్నట్టు తెలిపారు. దుద్దెల నుండి రాజీవ్ రహదారిని మీదుగా సిద్దిపేట బ్లాక్ ఆఫీస్ చౌరస్తా వరకు జాతీయ రహదారిగా అభివృద్ధి చేస్తూ756 డిజి కలపడం, రాజీవ్ రహదారి కంటే ముందే వెలికట్ట నుండి బందారం మీదుగా సిద్దిపేట రీజనల్ రింగ్ రోడ్డు మీదుగా రామంచవరకు, దుద్దెడ నుండి తుక్కాపూర్, ఘన్పూర్ మీదుగా ఇర్కోడ్ వరకు అక్కడ నుండి 765 రహదారితో కలిసి రామంచ వరకు ప్రతిపాదిస్తున్నామని వీటిలో ఏది రైతులకు అనుకూలంగా ఉంటుందో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు అబ్దుల్ హమీద్, సిద్దిపేట ఆర్డీవో సదానందం, నేషనల్ హైవే ఇఇ బలరామకృష్ణ సంబంధిత గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఐఐఐటీ లో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థినికి, కుటుంబానికి న్యాయం చేయాలి

**ఏబీవీపీ విద్యార్థి నాయకులపై దాడి చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి : రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్**



రామాయంపేట మేజర్ న్యూస్ : బాసర ఐఐఐటీ లో పీయూసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న స్వాతి ప్రియ హాస్టల్ గదిలో ఫ్యాన్కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని పరామర్శకు వెళితే విద్యార్థినికి న్యాయం చేయకుండా, న్యాయం కోసం వెళ్లిన ఏబీవీపీ నాయకులను అక్కడున్నా యూనివర్సిటీ అధికారులు ప్రైవేట్ సిబ్బందిని మరియు సెక్యూరిటీలను పెట్టి కనీసం విద్యార్థులని చూడకుండా ఇష్టం వచ్చినట్లు విచక్షణ రహితంగా దాడి చేయడం ఎంతో బాధకరం. ఇలానే గతంలో కూడా ఒక విద్యార్థిని చనిపోతే ఇలానే ఏబీవీపీ విద్యార్థి నాయకులపై దాడి చేయించారు. ఇలా బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రాణాలు వారానికి ఒకటి పోయినా కనీసం పట్టించుకోకుండా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మరియు ప్రభుత్వం. బాసర ట్రిపుల్ ఐటీ లో జరుగుతున్న ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యతవహించి, విద్యార్థిని కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. అలాగే ఏబీవీపీ విద్యార్థి నాయకులపై దాడి చేసిన సెక్యూరిటీ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి, లేదంటే బాసర ట్రిపుల్ఐటీ విద్యార్థులకు న్యాయం జరిగేంతవరకు ఏబీవీపీ పోరాటం చేస్తూనే ఉంటుంది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హరి సంయుక్త కార్యదర్శి అర్జున్ నవీన్ కార్యకర్తలు నరేందర్ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు

## తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న తహసిల్దార్ సురేఖ, సిబ్బంది

**వికారాబాద్ కలెక్టర్ దాడిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**



కోహెడ మేజర్ న్యూస్ :సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులపై జరిగిన దాడి పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కే సురేఖ డిమార్ట్ చేశారు దాడికి నిరసనగా రాష్ట్ర, జిల్లా రెవిన్యూ సంఘం ట్రెస పిలుపు మేరకు కార్యాలయంలో ఆవరణలో సిబ్బందితో కలిసి నిరసన వ్యక్తం చేశారు కార్యక్రమములో హుస్నాబాద్ ట్రెస అధ్యక్షులు శ్రీ ఘుడిది ఎల్లయ్య మండల గర్దవర్ %××% , సురేందర్ గిర్దవార్ %×%,రాములు సీనియర్ అసిస్టెంట్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు, ఈ సందర్భంగా తహసీల్దార్, ట్రెసా అధ్యక్షులు మాట్లాడుతూ ఇలాటి దాడులను ఎవ్వరూ ప్రోత్సహించిన రాబోవు రోజులలో విధులను బహిష్కరించి దాడులకు పాల్పడ్డ వారిని శిక్షించే వరకు వదిలిపెట్టకుండా చేయుటకు సంఘము తరపున రాష్ట్ర నాయకులు పిలుపుమేరకు పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

## అయ్యప్ప నామస్మరణతో దద్దరిల్లుతున్న ఊట్ల గ్రామం

**ఆలయంలో ద్వితీయ వార్షికోత్సవానికి సన్నాహాలు**



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో నూతనంగా నిర్మించి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వామి దేవాలయంలో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అయ్యప్ప స్వాములు సర్వం సిద్ధం చేస్తున్నారు. కాగా అయ్యప్ప ఆలయంలో ఇటీవలే గ్రామానికి చెందిన అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద ఎత్తున మండల దీక్షలను చేపట్టారు. ఉదయం సాయంత్రం వేళల్లో అయ్యప్ప నామస్మరణతో గ్రామంలో శరణు ఘోష మారుమోగుతోంది. వచ్చేనెల 6 తేదీన ఆలయ ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవానికి అయ్యప్ప స్వాములు సన్నాహాలు చేపట్టారు. గ్రామానికి చెందిన వీరయ్య గురుస్వామి 30 సంవత్సరాలుగా మాల ధారణ చేస్తూ అయ్యప్ప స్వాములకు ఆదర్శంగా నిలిచారు. అయ్యప్ప స్వామి సన్నిధానంలో నిత్యం స్థానిక సాములు జింకల శ్రీనివాస్, మధు, పూజారి నందు, మంగలి కృష్ణ, లక్ష్మణ్ కొరివి ,ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి.

## గజ్వేల్ పట్టణంలో ఫిష్ ఫుడ్ కోర్ట్ ప్రారంభం



గజ్వేల్ మేజర్ న్యూస్ :– సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఐఓసీ గ్రౌండ్ లో మల్లన్న సాగర్ ముంపు గ్రామం పల్లె పహాడ్ చెందిన నాగరాజు సోమవారం తన ఫిష్ ఫుడ్ కోర్ట్ నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లన్న సాగర్ ప్రజలకు, యువతకు ఉపాధి లేక జీవనోపాధి లేక అష్ట కష్టాలు పడుతూ జీవనం సాగిస్తున్నారు. కొంతమంది ప్రజలు వారికి వచ్చిన చిన్న చిన్న పనిని చేసుకుంటూ తల్లిదండ్రులను పిల్లలను పోషించుకుంటూ బతుకు దేరువు సాగిస్తున్నారు. యువత డబ్బులను వృధా చేయకుండా వారికి నచ్చిన సొంత వ్యాపారంలో రాణించి ప్రజల మెప్పు పొందుతూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఫిష్ ఫుడ్ కోర్ట్ బంధు మిత్రులతో కలిసి ప్రారంభించడం నాకు చాలా సంతోషంగా ఉందని యజమాని ఎర్రబోయిన నాగరాజు అన్నారు. యువత స్వంత వ్యాపారాల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తోటి స్నేహితులు బంధువులు తెలిపారు. వినియోగ దారుల మన్నన పొందే విధంగా ముందుకు సాగాలని మిత్రులు అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ శరీఫా ఉమర్, మాజీ సర్పంచ్ నర్సింలు, తాజా ఉప సర్పంచ్ నాగరాజు, లైన్మెన్ కొమురయ్య, బిఆర్ఎస్ నాయకులు హైమద్, కొమ్ము నరేష్ యాదవ్, అల్లం మల్లేశం, నర్సింలు, బాబు, నర్సింలు, శేఖర్, చింటు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల తాసిల్దార్ ఆవరణలో ఆందోళన



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో మంగళవారం రెవిన్యూ ఉద్యోగులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడి చేయడానికి నిరసిస్తూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు రెవిన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తహసిల్దార్ గఫార్ మియా ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించిన రెవెన్యూ ఉద్యోగులు నిరసన తెలిపారు కలెక్టర్ పై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రెవిన్యూ ఉద్యోగులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గఫర్ మియా డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్ . అమరేశ్వరి .మహేష్. భూమయ్య నీరుడి షేకులు .రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.